**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 30 ఏప్రిల్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : నర్సరావుపేటకు సంబంధించిన కరోనా వైరస్ క్వారంటైన్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు – చర్యల నిమిత్తం...**

**ఆర్యా!**

గుంటూరు జిల్లా నర్సరావుపేట ఏరియాలో రోజురోజుకు కరోనా పాజిటీవ్ కేసులు పెరుగుతున్నాయి. నర్సరావుపేటలో ఇప్పటికే 115 కేసులు నమోదయ్యాయి. ఇక్కడినుండి చుట్టుప్రక్కల నియోజకవర్గాలు వినుకొండ, ముప్పాళ్ళ, పిడుగురాళ్ళవైపు కూడా కరోనా విస్తరిస్తున్నట్లు తెలుస్తున్నది. నర్సరావుపేటలో వైరస్ విస్తరణను నివారించడానికి తీసుకున్న చర్యల్లో భాగంగా ఆరు క్వారంటైన్ కేంద్రాలు తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ, నర్సరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ, కోటప్పకొండ సత్రం, అదే విధంగా ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజీ, డిఆర్‌డిఎ ఆఫీసు, మిట్టపల్లి కాలేజీల్లో వీటిల్ని ఏర్పాటు చేశారు. కానీ ఈ ఆరు కేంద్రాల్లో పదుల సంఖ్యలో పెట్టారని తెలుస్తున్నది. అయినా వీరికి సక్రమంగా భోజన సౌకార్యలు లేవని, ఈ కేంద్రాల్లో ఉన్న ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అధికార్లు విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. ప్రతి క్వారంటైన్ సెంటర్‌కి సరిపడా సిబ్బందిని నియమించలేదని ఆరోపిస్తున్నారు. వారు ఉండే భవనంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేదని ఫిర్యాదు చేస్తున్నారు.

అలాగే ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రిలో కరోనా పాజిటీవ్ వచ్చిన పేషెంట్లను ఉంచిన ఐసోలేషన్ సెంటర్‌లో నాణ్యత లేని ఆహారం, శుభ్రత లేని మంచి నీటిని అందిస్తున్నారని పేషెంట్లు తీవ్ర నిరసన తెలియజేశారు. దానికి సంబంధించిన వీడియోని బయటికి పంపినా ప్రభుత్వం, అధికార్లు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ పరిస్థితులు ఆందోళనకరం. కావున సరిదిద్దుతారని ఆశిస్తున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

**కాపీటు :**
**ముఖ్య కార్యదర్శి వైద్య, ఆరోగ్య శాఖ వారికి**
**జిల్లా కలెక్టర్ గుంటూరు వారికి**